ఒకేసారి నాలుగు వాహనాల బ్యాటరీలు చోరీకి గురికావడంతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది.కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన వాహనాలను ఇంటి బయట నిలిపి ఉంచాలన్నా భద్రత లేకపోవడం ఏమిటని యజమానులు ప్రశ్నిస్తున్నారు.చిన్నచిన్న చోరీలుగా మొదలైన ఈ ఘటనలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరిన్ని చోరీలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

**పోలీసులు స్పందించాలి..**
**దొంగలకు అడ్డుకట్ట వేయాలి!**

సారపాకలో వాహనాల బ్యాటరీల చోరీ ఘటనపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.ఘటన జరిగిన ప్రాంతంలో సీసీటీవీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి, చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.రాత్రి వేళల్లో పోలీసుల గస్తీని పెంచి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కొరడా!

- **అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన 3, 4వ అంతస్తుల తొలగింపు**
- **ఆదిబట్ల సర్కిల్–15 పరిధిలో టౌన్ ప్లానింగ్ అధికారుల చర్యలు**

**రంగారెడ్డి జిల్లా,అక్టోబరు 24 (ప్రజాక్షేత్రం):**

జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ పరిధిలోని ఆదిబట్ల సర్కిల్-15లో భవన నిర్మాణ అనుమతులను ఉల్లంఘించి నిర్మించిన అదనపు అంతస్తులను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు.

**అనుమతులు రెండు అంతస్తులకే..**
**నిర్మించింది నాలుగు!**

ఆదిబట్ల గ్రామ పరిధిలోని సంబంధిత భవనానికి స్టిల్ట్ ప్లస్ రెండు అంతస్తుల వరకు మాత్రమే నిర్మాణ అనుమతులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే, మంజూరైన అనుమతులకు విరుద్ధంగా స్టిల్ట్ ప్లస్ నాలుగు అంతస్తుల వరకు నిర్మాణం చేపట్టినట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడైంది. దీంతో నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన మూడో, నాలుగో అంతస్తుల అక్రమ నిర్మాణ భాగాలను శనివారం తొలగించినట్లు జీహెచ్ఎంసీ కార్యాలయ రికార్డుల్లో నమోదు చేశారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు**

భవన నిర్మాణదారులు జీహెచ్ఎంసీ నుంచి మంజూరైన ప్లాన్‌కు అనుగుణంగానే నిర్మాణాలు చేపట్టాలని అధికారులు సూచించారు. అనుమతించిన అంతస్తులు, సెట్‌బ్యాక్‌ల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవన నిర్మాణం ప్రారంభించే ముందే సంబంధిత అనుమతులు పొందాలని, మంజూరైన ప్లాన్‌ను అతిక్రమించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





# చోరీల కేసును ఛేదించిన ఖాకీ బృందం!

- **దేవాలయాలు,ఇళ్లలో చోరీల కేసు కొలిక్కి ఐదుగురు నిందితుల అరెస్టు**
- **170 తులాల వెండి ఆభరణాలు, బంగారు ఆభరణాలు, నగదు స్వాధీనం**

**నిర్మల్ జిల్లా,అక్టోబర్ 24 (ప్రజాక్షేత్రం):**

భైంసా రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేవాలయాలు,ఇళ్లలో జరిగిన వరుస దొంగతనాల కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి వెండి, బంగారు ఆభరణాలు, నగదుతో పాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

పోలీసుల ప్రెస్‌నోట్ ప్రకారం.. గత జూన్ నెల నుంచి నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని బిజ్జూర్, తిమ్మాపూర్, హస్పల్లికే తదితర ప్రాంతాలతో పాటు లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండీ, మన్నూర్, నర్సాపూర్‌జీ, దిలావర్‌పూర్ గ్రామాల్లోని పలు దేవాలయాలు, ఇళ్లలో రాత్రి వేళల్లో దొంగతనాలు జరుగుతున్నాయి. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ఘటనలపై దృష్టి సారించిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు.

**ఐదుగురు నిందితుల గుర్తింపు..**

ముధోల్ మండలం ఎడ్బిడ్ గ్రామానికి చెందిన
ఎ1) అర్నాల పెద్ద సాయన్న,
బ్రామన్‌గావ్ గ్రామానికి చెందిన
ఎ2) సంగొల్ల భూమేష్,
ఎడ్బిడ్ గ్రామానికి చెందిన
ఎ3) భుదుబుడకల గంగన్న,
నిజామాబాద్ జిల్లా నందిపేట మండలం కాంతం గ్రామానికి చెందిన
ఎ4) బైరుపుల పందరి,
ఎ5) బైరుపుల కుమార్ అలియాస్ ఎర్నాల శివకుమార్‌లను నిందితులుగా గుర్తించినట్లు ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు.

**భారీగా ఆభరణాలు, నగదు స్వాధీనం..**

పోలీసుల ప్రెస్‌నోట్ ప్రకారం.. నిందితుల నుంచి రెండు మోటార్‌సైకిళ్లు, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సెప్టెంబర్ 14, 2026న నిందితులను పోలీస్ కస్టడీకి తీసుకుని విచారించగా, వారి వద్ద నుంచి సుమారు 170 తులాల వెండి ఆభరణాలు, 13 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు.

**పోలీసు అధికారుల పర్యవేక్షణలో దర్యాప్తు..**

ఈ కేసు దర్యాప్తును నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి శర్మిల, ఐపీఎస్ పర్యవేక్షణలో చేపట్టారు. భైంసా ఏఎస్పీ పతిపాక సాయి కిరణ్, భైంసా రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్,భైంసా రూరల్ ఎస్ఐ ఎం.సుప్రియ తదితరులు దర్యాప్తు ప్రక్రియలో పాల్గొన్నారు.



## గొల్లపల్లి గ్రామంలో రోడ్డు వెడల్పులో ఇండ్లు పోకుండా చూడాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు గొల్లపల్లి గ్రామస్తులు వినతిపత్రం అందజేత

**శంషాబాద్,అక్టోబర్ 24 (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి కిషన్ గూడా చౌరస్తా నుండి గొల్లపల్లి గ్రామం మీదగా పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్ వరకు 100 ఫీట్ల వెడల్పుతో రోడ్డు వెడల్పు పనులకు ప్రభుత్వం స్వీకారం చుట్టింది. దీంతో శనివారం గొల్లపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి వారి బాధలను వివరించారు. 100 ఫీట్ల వెడల్పు రోడ్డుతో గొల్లపల్లి గ్రామంలో భారీ ఎత్తున ఇండ్లు పోతాయని ఎమ్మెల్యేకు తెలియజేశారు. గొల్లపల్లి గ్రామంలో నలభై ఫీట్ల వెడల్పు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన దృష్టికి తీసుకుపోయారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సంబంధిత అధికారులతో మాట్లాడి గొల్లపల్లి గ్రామస్తులకు నష్టం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఎమ్మెల్యే ని కలిసిన వారిలో చంద్రారెడ్డి, జిట్టేసిద్దులు,గణేష్,సుధాకర్ రెడ్డి,వెంకటేష్ గౌడ్,గణేష్ గౌడ్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించండి

- **ఎమ్మెల్యే కాలే యాదయ్యను కోరిన మాజీ ఎంపీటీసీ ఏదిరే చంద్రయ్య**

**చేవెళ్ల,అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

గత 25 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న తనకు చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఏదిరే చంద్రయ్య ఎమ్మెల్యే కాలే యాదయ్యను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కలిసి తన అభ్యర్థనను తెలియజేశారు. 2006లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీటీసీగా ఎన్నికై ప్రజలకు, పార్టీకి సేవలందించానని చంద్రయ్య తెలిపారు. ఇటీవల జరిగిన చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓటమి పాలయ్యానని పేర్కొన్నారు. అయినప్పటికీ పార్టీ పట్ల నిబద్ధతతో కొనసాగుతున్నానని వివరించారు.చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు తమ కురుమ సామాజిక వర్గానికి చైర్మన్‌గా అవకాశం దక్కలేదని తెలిపారు. పార్టీ కోసం దీర్ఘకాలంగా పనిచేసిన తనకు ఈసారి అవకాశం కల్పించి, తమ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని ఎమ్మెల్యేను విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి,బండారు ఆగిరెడ్డి, కరికే మల్లేశం,చింపుల మల్లారెడ్డి,ఏదిరే హరీష్ తదితరులు ఉన్నారు.



# నీటి సంరక్షణకు ప్రాధాన్యం..

- **ప్రమాద బాధితులకు తక్షణ వైద్యం.**
- **అధికారులకు కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాలు**

**వనపర్తి,అక్టోబర్ 24 (ప్రజాక్షేత్రం):**

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తాగునీటి వృథాను అరికట్టి, రానున్న వేసవిలో నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి నగదు రహిత అత్యవసర వైద్య సేవలు అందించి ప్రాణాలు కాపాడే ప్రధానమంత్రి రాహత్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమీక్షలో తాగునీటి సరఫరా ప్రణాళిక, వీబీజీ రామ్‌జీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. వచ్చే ఏడాది జూలై వరకు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. నవంబరు 15 నుంచి డిసెంబరు 30 వరకు మిషన్ భగీరథ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టి తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో పైపులైన్ల లీకేజీలను వెంటనే సరిచేయాలని, స్థానిక నీటి వనరులను వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట ప్రైవేటు బోర్లను అందుబాటులోకి తెచ్చేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలన్నారు.

**ఉపాధి పనుల్లో వేగం పెంచాలి**

వీబీజీ రామ్‌జీ పథకం కింద కూలీలకు పనిదినాల కల్పనలో పురోగతి తక్కువగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, బోరుబావుల రీచార్జి నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచే పనులను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షిస్తామని, నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా రూఫ్ రీప్లేస్‌మెంట్ కోసం నియోజకవర్గానికి 500 మంది లబ్ధిదారులను కేటాయించనున్నట్లు తెలిపారు. అర్హులను పారదర్శకంగా గుర్తించి వివరాలు సిద్ధం చేయాలన్నారు.

**ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు చికిత్స**

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి రాహత్ పథకం అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని ఆదేశించారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని 112 లేదా 108 ద్వారా సమీపంలోని ప్రభుత్వ, ఆరోగ్యశ్రీ పరిధిలోని ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తే నగదు చెల్లింపుతో సంబంధం లేకుండా అత్యవసర చికిత్స అందించనున్నట్లు అధికారులు వివరించారు. ఆరోగ్యశ్రీ టీఎంఎస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి పోలీసులకు సమాచారం అందిస్తారు. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ప్రమాద వివరాలను ధ్రువీకరించి ఆసుపత్రికి నివేదిక పంపిస్తారు. ఈ పథకం కింద ఒక్కో ప్రమాద బాధితుడికి రూ.1.50 లక్షల వరకు అత్యవసర వైద్య చికిత్స అందించనున్నారు. కేంద్రం నుంచి కలెక్టర్ ఖాతాకు నిధులు జమ కాగా, వాటిని సంబంధిత ఆసుపత్రులకు చెల్లిస్తారు.

వనపర్తి జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు శ్రీ సరోజినీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, సుధా నర్సింగ్ హోమ్, రాహుల్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, త్రినేత్ర ఆసుపత్రి తదితర మొత్తం తొమ్మిది ఆసుపత్రులు ఈ పథకం కింద నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు చికిత్స అందేలా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని, ప్రమాద వివరాలను పోలీసులు సకాలంలో ధ్రువీకరించి నివేదికలు పంపించాలని ఆదేశించారు.సమావేశాల్లో జెడ్పీ సీఈవో యాదయ్య,డీఆర్డీవో ఉమాదేవి, మిషన్ భగీరథ ఎస్ఈ,హౌసింగ్ పీడీ విఠోబా,సీపీవో హరికృష్ణ, జిల్లా ఎస్పీ డి.సునీతారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, డీఎస్పీ బాలాజీ నాయక్, డీఆర్వో రాంరెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వనపర్తి అభివృద్ధికి రూ.694 కోట్లు!

- **పర్యాటకానికి రూ.14 కోట్లు.. విద్యారంగానికి రూ.680 కోట్లు**
- **తొమ్మిది పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్**
- **మామిడిమడ పాఠశాలకు రూ.కోటి కార్పస్ నిధి**
- **ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి**

**వనపర్తి,అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

నియోజకవర్గంలో పర్యాటక,విద్యారంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు.

పర్యాటక అభివృద్ధికి రూ.14 కోట్లతో ప్రతిపాదించిన పనులకు ఆమోదం లభించగా.. తొలి విడతగా రూ.10 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ నెల 19న జీవో నంబరు 313 జారీ అయిందన్నారు.

**తొమ్మిది ప్రాంతాల్లో అభివృద్ధి**

తిరుమలయ్య గుట్ట, బుద్ధారం ఆలయం, ఘణప సముద్రం, మామిడిమడ నేరేడు చెరువు, వనపర్తి ఎంటీబీ, వెల్టూరు వేణుగోపాల సముద్రం, చిన్నగుంటపల్లి గుండ్ల చెరువు, శ్రీరంగాపురం రంగసముద్రంతో పాటు వనపర్తి గ్రంథాలయ హాలును అభివృద్ధి చేయనున్నారు. ఘణప సముద్రంలో బోటింగ్ సదుపాయం కల్పించనున్నారు. నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

**పాఠశాల అభివృద్ధికి రూ.కోటి లక్ష్యం:**

ఖిల్లా ఘణపురం మండలం మామిడిమడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి రూ.కోటి కార్పస్ నిధి సమకూర్చాలని పిలుపునివ్వగా.. పలువురు రూ.20 లక్షల వరకు విరాళాలు ప్రకటించారు. మామిడిమడతో పాటు ఖిల్లా ఘణపురం, వనపర్తి హరిజనవాడ, పెబ్బేరు ఉన్నత పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

YAT & C (T&PMU) Department - TGTDC - Development of Tourism Infrastructure at various Destinations in Wanaparthy Assembly Constituency - Administrative sanction - Accorded - Orders - Issued.

YOUTH ADVANCEMENT TOURISM AND CULTURE (T&PMU) DEPARTMENT
G.O.Rt.No. 313 Dated: 19-10-2026
Read:

From the Managing Director, Telangana Tourism Development Corporation Limited, Hyderabad, Letter No. TGTDC/PRJ/J2/01/2018, Dated: 01-08-2026.

*****

ORDER:

In the reference read above, the Managing Director, Telangana Tourism Development Corporation Limited (TGTDC), Hyderabad has informed that the Hon'ble Member of Legislative Assembly, Wanaparthy Assembly constituency has submitted a proposal for development of tourism infrastructure at Wanaparthy Assembly constituency which has been endorsed by the Hon'ble Minister (T&C). Accordingly, TGTDC Engineering Team has inspected the sites and prepared line estimates for the proposed development works amounting to Rs.14.00 Crores.

2. The Managing Director, Telangana Tourism Development Corporation Limited, Hyderabad has requested the Government to accord administrative sanction for Rs.14.00 Crores for the above said works.

3. Government, after examination of the matter, hereby accord administrative sanction for an amount of Rs.10,00,00,000/- (Rupees Ten Crores Only) to the Managing Director, Telangana Tourism Development Corporation Limited, Hyderabad towards the following works in connection with Development of Tourism Infrastructure at various Destinations in Wanaparthy Assembly Constituency:

a. Tirumalaiah Gutta, Wanaparthy
b. Buddaram Temple in Gopalpet Mandal
c. Ghanapa Samudram in Ghanpur Mandal
d. Mamidimada in Ghanpur Mandal
e. MTB, Wanaparthy
f. Veltoor Venugopal Samudram
g. Gundla Cheruvu, Chinnagudpally
h. Rangasamudram, Srirangapur
i. Construction of Community Hall/ Cultural Center at Wanaparthy, Wanaparthy District in Telangana

4. The expenditure for the above said purpose shall be debited from the available funds under the Head of Account "3452-01-102-25-18-PMU- Tourism Infrastructure and Development and Up gradation of New and existing tourism units, 500-503".

5. The Managing Director, Telangana Tourism Development Corporation Limited, Hyderabad shall take further necessary action in the matter.

6. This order issues with the concurrence of the Finance (EBS-I) Department vide their U.O.No. 4246202/473/EBS.I/A2/2026, Dated: 13-10-2026.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

A. VANI PRASAD
SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Managing Director,
Telangana Tourism Development Corporation Limited, Hyderabad.
Copy to:
The PS to Hon'ble Minister (T&C)
The PS to Hon'ble Deputy Chief Minister (Finance)
The Finance (EBS-I) Department
SF/SCs.

//FORWARDED::BY ORDER//

SECTION OFFICER



నియోజకవర్గ విద్యాభివృద్ధికి ఇప్పటికే రూ.680 కోట్ల నిధులు తీసుకొచ్చామని, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వెల్టూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం, శుద్ధి నీటి కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రవీందర్, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.






## శ్రీశ్రీశ్రీ సరళమైసమ్మ దేవాలయం వద్ద కుమ్మర్లకు హక్కులు కల్పించాలి

- **తహసీల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక కుమ్మర్ల ధర్నా**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా, సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. నారాయణపురం రెవెన్యూ పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ సరళమైసమ్మ దేవాలయం వద్ద స్థానిక కుమ్మర్లకు సంప్రదాయబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా కుమ్మర సంఘం నాయకులు మాట్లాడుతూ, నారాయణపురం రెవెన్యూ పరిధిలో ఉన్న శ్రీశ్రీశ్రీ సరళమైసమ్మ దేవాలయంతో పాటు గ్రామదేవతల వద్ద స్థానిక కుమ్మర్ల సంప్రదాయ సేవలను గుర్తించి,వారికి తగిన హక్కులు కల్పించాలని ప్రభుత్వ అధికారులను కోరారు. గ్రామదేవతల వద్ద పూజారులుగా స్థానిక కుమ్మర్లకు గుర్తింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, కుమ్మర్లపై అల్లాపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు చేసిన దాడులను వారు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కుమ్మరి కులస్తులు,సంఘం నాయకులు,కులపెద్దలు తదితరులు పాల్గొని తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని తెలిపారు.



## బోనగిరి ఎంపీ ను శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

జాతీయ రహదారి ఎన్ హెచ్ 163 హైదరాబాద్ వరంగల్ హైవే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో కీలకపాత్ర పోషించిన ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డిని కల్తీ కలిసి చాలుతో సన్మానించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్ కుసభ శ్రీనివాస్ మహమ్మద్ అత్త ఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు పరిధిలో ఎన్ హెచ్ 163 హైదరాబాద్ వరంగల్ హైవే వాళ్లది పెరగడం వలన ప్రజల ఇబ్బందులలో తన దృష్టికి తీసుకురావడం రహదారిని ఆరు లైన్లుగా పొడిగించుటకు కేంద్ర మంత్రిత్వ శాఖకు మరియు జాతీయ రహదారుల శాఖకు నీకు రాయడం జరిగిందని తెలిపారు అట్టి ఫలితంగా దాని కొరకు డిపిఆర్ఓ తయారు చేస్తున్నామని తెలపడం సంతోషకరం అని అన్నారు అదేవిధంగా గతంలో ప్రతిపాదించిన అనంతరం క్రాస్ రోడ్ స్వర్ణ గిరి అండర్ పాస్ మరియు భువనగిరి కేంద్ర విద్యాలయ వద్ద సర్వీస్ రోడ్డు నిర్వహణ పనులను చేపట్ట విధంగా తగిన చర్యలు తీసుకుంటామని జాతీయ రహదారుల చైర్మన్ తనకు లేక ద్వారా తెలపడం జరిగిందని ఎంపీ అన్నారు పార్లమెంట్ వారిని పరిధిలో గల ప్రజల సమస్యలు పరిశీలించడం పరిష్కారం దిశగా పనిచేయడమే తన లక్ష్యమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.





## వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

- **మండల వ్యవసాయ అధికారి రాజు**
- **కొత్తపల్లిలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం**
- **పాల్గొన్న సర్పంచ్ పుప్పాల చిన్న గంగారాం**

**కోటగిరి,అక్టోబర్ 24 (ప్రజాక్షేత్రం):**

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం, నీటి వనరుల లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై మండల వ్యవసాయ శాఖ తరపున వ్యవసాయ అధికారి రాజు ఆధ్వర్యంలో శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో పరిస్థితుల కారణంగా వాతావరణం, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా భూగర్భ జలాలపై ఆధారపడి సాగు చేసే రైతులు నీటి లభ్యతను అంచనా వేసుకోకుండా అధిక నీరు అవసరమయ్యే వరి పంటను సాగు చేయడం వల్ల పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు.వరి పంటకు అధిక నీరు అవసరమవుతుందని తగినంత నీరు అందుబాటులో లేకపోతే పంట చివరి దశల్లో నీటి కొరత ఏర్పడి దిగుబడులు తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. అందువల్ల నీటి భరోసా లేని భూముల్లో వరి సాగును నివారించి, తక్కువ నీటితో పండే శనగ, పెసర, మినుము, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.రైతులు తమ భూమి స్వభావం, నేలలో తేమ, విత్తే సమయం, నీటి లభ్యతను బట్టి పంటను ఎంపిక చేసుకోవాలన్నారు. ఆరుతడి పంటల రకాలు, పంట చేతికి వచ్చే కాలం, వాటిని పండించడం వల్ల కలిగే లాభాలు, అవసరమయ్యే ఎరువులు, పంటకు అవసరమయ్యే పెట్టుబడి, నేలల రకాలపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. ఆరుతడి పంటల సాగు ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు, అధిక పెట్టుబడితో పంట నష్టపోయే ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులు ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని యాసంగి పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలి. నీటి లభ్యతపై భరోసా లేని భూముల్లో వరి సాగు చేపట్టి అధిక పెట్టుబడిని ప్రమాదంలోకి నెట్టవద్దు. తక్కువ నీటి అవసరమయ్యే పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను ప్రోత్సహించి,అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. పంట ఎంపికలో మార్కెట్ అవకాశాలు, విత్తనాల లభ్యత, సాగు ఖర్చులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారాం, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్,రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

- **సుమారు 87 మంది విద్యార్థుల ఉత్సాహభరిత భాగస్వామ్యం**

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం అక్టోబర్ 21 సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, బిబినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ పాఠశాలల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని బిబినగర్ ఎస్‌హెచ్‌ఓ సూర్య నాయక్, ఎస్ఐ రమేష్ మరియు పోలీస్ సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు.

విద్యార్థుల్లో సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడం, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను తెలియజేయడం, సమాజంలో పోలీసుల పాత్రతో పాటు పౌరుల బాధ్యతలను వివరించడం ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం.

ఈ వ్యాసరచన పోటీలను రెండు అంశాలపై నిర్వహించారు.

సైబర్ నేరాల నివారణలో పౌరులు మరియు పోలీసుల పాత్ర.

మాదకద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర విద్యార్థులు మాదకద్రవ్యాలకు ఎలా దూరంగా ఉండాలి?

ఈ పోటీల్లో సుమారు 87 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, నిర్దేశించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ లింక్ ద్వారా తమ వ్యాసాలను సమర్పించారు.

విద్యార్థి దశ నుంచే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం, సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదగడం ఎంతో ముఖ్యమని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు.

విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ, సైబర్ నేరాల నివారణ మరియు మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.




## రాష్ట్రంలోని జర్నలిస్టులకు తీపికబురు.. ఇళ్ల స్థలాల పంపిణీ

**హైదరాబాద్ అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో ఏళ్లకు ఏళ్లుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎలాంటి చట్టపరమైన చిక్కులు లేకుండా, నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని ఇవాళ సచివాలయంలో జరిగిన అధికారుల సమీక్షలో ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 2008లో ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయించినప్పటికీ, సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రక్రియ నిలిచిపోయిందని మంత్రి గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే, 2024 సెప్టెంబర్ 8న రవీంద్రభారతిలో కార్యక్రమం నిర్వహించి సొసైటీకి భూమిని అప్పగించామని తెలిపారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల వల్ల మళ్లీ సమస్య




లు రావడంతో సీఎం రేవంత్ రెడ్డి, సహచర మంత్రులతో చర్చించి దీనికి శాశ్వత పరిష్కారం చూపాలని నిర్ణయించినట్లుగా వెల్లడించారు.

జర్నలిస్టులకు భరోసా.. గతంలో వచ్చిన న్యాయపరమైన అడ్డంకులు పునరావృతం కాకుండా,గౌరవప్రదమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇస్తామని, జర్నలిస్టులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పొంగులేటి భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, జర్నలిస్టుల సొంతింటి కలను త్వరలోనే సాకారం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# చౌటుప్పల్ పురపాలక సంఘంలో ఎల్ నినో ప్రభావం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన వార్డు సభలు

- **మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి ముగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్,అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో ఎల్ నినో (El Ni□o) ప్రభావం, నీటి కొరత మరియు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం రోజున పలు వార్డుల్లో వార్డు సభలను విజయవంతంగా నిర్వహించారు.8వ వార్డు (లక్కారం): ఉదయం 8:30 గంటలకు లక్కారం 8వ వార్డు ఆఫీస్ వద్ద వార్డు కౌన్సిలర్ బద్రి గాలయ్య అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ సారథ్యంలో వార్డు సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లక్కారం గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఎల్ నినో అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందుబాటులో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటామని ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. 4, 5, 6 మరియు 15వ వార్డులు (తంగడపల్లి) ఉదయం 9:30 గంటలకు గ్రామపంచాయతీ ఆఫీస్ నందు ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఇందులో కౌన్సిలర్లు ఊదరి యాదయ్య (4వ వార్డు), కొయ్యాల శేఖర్ (5వ వార్డు), ఆలే శ్రీలత చిరంజీవి (6వ వార్డు), గడ్డం ఇందిరా రాజరత్నం (15వ వార్డు) పాల్గొని, ఎల్ నినో ప్రభావంపై ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సూచనలను వివరించారు. 9, 10, 11 మరియు 19వ వార్డులు (చౌటుప్పల్):చౌటుప్పల్ కచ్చేరు వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ గారి అధ్యక్షతన, కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ సారథ్యంలో సమావేశం జరిగింది.ఇందులో 10వ వార్డు కౌన్సిలర్ దేప రమ్య రాజు, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, కాలనీవాసులు, మెప్మా ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతతో పాటు, ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడే నీటి ఎద్దడిని తట్టుకునేలా వనరులను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. చిన్న చిన్న జాగ్రత్తలతో( గేట్ వాళ్ళ మార్చుకోవడం, లీకేజీ పైపులు తీసి కొత్త పైపులు మర్చిపోవడం) నీటి వృథాను అరికట్టవచ్చని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో నీటి వృథాను అరికట్టాలని, ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని కమిషనర్ పిలుపునిచ్చారు.అదేవిధంగా గాలి, నీరు, భూమిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని, భవిష్యత్ తరాలకు ఈ స్వచ్ఛ సంపదను అందించాలని కోరారు. 12 మరియు 13వ వార్డులు (కంచరకుంట్ల కాలనీ):వినాయకుని మండపం వద్ద 12వ వార్డు కౌన్సిలర్ ఒక పాక చిరంజీవి, 13వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి బత్తుల వాణి విప్లవ్ మరియు కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ పాల్గొని 12, 13 వార్డుల ప్రజలకు ఎల్ నినో అంశంపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి మేనేజర్,అంజయ్య,ఆర్వో, కే హనుమాన్ ప్రసాద్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్,ఎం రేణు కుమార్ పర్యావరణ ఇంజనీర్, వార్డు అధికారులు,బిల్ కలెక్టర్లు, జవాన్లు,పట్టణ ప్రముఖులు, నాయకులు,ప్రజలు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.






## చౌటుప్పల్ కాంగ్రెస్‌లో సంస్థాగత బలోపేతంపై దృష్టి

- **20 వార్డుల్లో నూతన కమిటీలు.. త్వరలో బూత్ కమిటీల ఏర్పాటు**

**చౌటుప్పల్,అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన సమావేశంలో ఈ సమావేశంలో ముఖ్య నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ఆ పార్టీ నాయకత్వం కార్యాచరణకు సిద్ధమైంది. చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై కీలకంగా చర్చించారు.మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేయడంతో పాటు, త్వరలోనే బూత్ కమిటీల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రతి వార్డులో పార్టీకి బలమైన నాయకత్వాన్ని నిర్మించి, బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమన్వయంతో ముందుకు నడిపించడంపై దృష్టి సారించారు.రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించాలని సమావేశంలో ప్రాధాన్యతనిచ్చారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, బ్లాక్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి,సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు యాదవ్ , సింగిల్ విండో వైస్ చైర్మన్ శివారెడ్డి ,మాజీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్,మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,మాజీ కౌన్సిలర్లు,సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు,మాజీ సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు రామాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ ప్రధాన కార్యదర్శి లు ఇప్ప వెంకటేష్, ఎర్రగుని లింగస్వామి యాదవ్, ఉపాధ్యక్షులు వెంకట్ కుమార్, అంతటి విజయలక్ష్మి బాలరాజు, చెరుకు లింగస్వామి, బండమీది మల్లేష్, ఎండి వహీద్, అధికార ప్రతినిధి శ్యామకూర యాదయ్య, కార్యదర్శిలు మాదాని గోపాల్, గుండబోయిన మనిత ఐలయ్య యాదవ్,ఓర్సు శ్రీజా రాజు ,ఎండి ఫరోజ్ దుబ్బాటి దయాకర్ రెడ్డి,బత్తుల రాజు, జక్కర్తి సుధా,సుమతి,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కృషి

**హైదరాబాద్, అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డిని నిజామాబాద్ జిల్లా ఆదివాసి నాయకపోడ్ సేవా సంఘం అధ్యక్షుడు గాండ్ల రాంచందర్, గౌరవ అధ్యక్షుడు బండారి బోజన్న మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఆదివాసి నాయకపోడ్ విద్యార్థులు ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందే సమయంలో, అలాగే ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అనంతరం కుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పేరుతో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ జాప్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యా అవకాశాలను, నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వెంటనే స్పందించి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దృష్టికి తీసుకెళ్లారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, ఆదివాసి నాయకపోడ్ విద్యార్థులు, నిరుద్యోగులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇకపై ఎలాంటి కాలయాపన లేకుండా సమస్యను పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. తమ సమస్యలపై వెంటనే స్పందించి, పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదివాసి నాయకపోడ్



సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దేగాం గంగ సాయన్న, న్యాయవాది అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా శక్తిని ప్రపంచానికి చాటిన భారత పైలట్ స్మిత్ మచ్చర్

- **భాజపా ఎండోన్మెంట్ సేల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జిల్లా జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్**

**శంకర్ పల్లి అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

ఉగ్రవాదులతో జత కలిసి గొడ్డలి లాంటి మారణ ఆయుధంతో తోటి పైలట్ స్మిత్ మచ్చర్ పై దాడి చేస్తున్నప్పటికీ ప్రాణాలను లెక్కచేయకుండా హనుమాన్ చాలీసా పటిస్తూ విమానం లోని 170 మంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడిన భారత పైలట్ స్మిత్ మచ్చర్ చాలీసా శక్తిని ప్రపంచానికి చాటాడని భాజపా ఎండోన్మెంట్ సేల్ ధార్మిక రంగారెడ్డి జిల్లా రూరల్ జిల్లా జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్ (సతీష్ కుమార్) పేర్కొన్నారు. శనివారం నాడు శంకర్ పల్లి మున్సిపల్ క్రిస్టల్ వెంచర్ లోని హనుమాన్ ఆలయం లో చాలీసా పారాయణం చేస్తున్నా కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ పిల్లలతో చాలీసా ను పారాయణం చేపిస్తున్న కాలనీ పెద్దలు కాశీనాథం శ్రీనివాస్, ఆర్మీ రిటైర్డ్ శ్రీనివాస్ లను నరేష్ కుమార్ అభినందించారు. పైలట్ స్మిత్ మచ్చర్ తో దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఫోన్లో మాట్లాడటం ఎంతో గొప్ప విషయంని ఇంత ధైర్యం ఎలా వచ్చిందని ప్రధాని అడిగిన ప్రశ్నకు ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న స్మిత్ మచ్చర్ హనుమాన్ చాలీసా పాటించడంతో వచ్చిందని చెప్పడంతో హనుమాన్ శక్తి ప్రపంచానికి తెలిసింది అన్నారు. స్మిత్ మచ్చర్ ఆరోగ్యంతో కోలుకోగానే ఇజ్రాయిల్ దేశ ప్రధాని, దేశ ప్రజలు సన్మానాలు చేయడానికి సిద్ధంగా ఉన్నారన్న విషయాన్ని పిల్లలకు గుర్తు చేశారు. కాబట్టి మీరందరు కూడ దేశ భక్తిని, దైవ భక్తిని, అలవర్చుకోవడమే కాక తల్లితండ్రులను గౌరవించడం సనాతన ధర్మాన్ని చాటి చెప్పే ఛత్రపతి శివాజీ లా, స్వామి వివేకానందునిలా, జాన్సీ రుద్రమ్మ దేవిలా, తయారు కావాలని తెలిపాడు. అనంతరం పిల్లలకు బిస్కెట్ లు పంచడం జరిగింది.



## వడ్డేపల్లిలో రూ.50 లక్షలతో గ్రామ అభివృద్ధి పనులకు శ్రీకారం

- **గ్రామాభివృద్ధికి ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక చొరవ**

**రాయపోల్ అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):**

రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల ద్వారా గ్రామాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభం కావడంతో గ్రామస్థుల్లో హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. గ్రామాల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. కేటాయించిన నిధులతో చేపట్టే పనులను నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.

గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి సర్పంచ్ రాజాగారి రేణుక రాజా గౌడ్, మంచి మర్యాల వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలుస్వామి బీజేపీ మండల అధ్యక్షుడు మంకిడి స్వామి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

- **సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత**

**వలిగొండ,అక్టోబర్ 24 (ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమారం గ్రామంలో ఉన్న సాధన సొసైటీ మానసిక దివ్యాంగుల ఆశ్రమాన్ని రామన్నపేట మండల న్యాయ సేవా కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత సందర్శించారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడి, అక్కడ నివసిస్తున్న దివ్యాంగుల జీవన పరిస్థితులు, వారికి అందిస్తున్న సంరక్షణ, సౌకర్యాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరాలు తెలుసుకున్నారు. దివ్యాంగుల పట్ల గౌరవం, మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని, వారి హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సమాజంలోని బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించడం, వారి హక్కులపై అవగాహన కల్పించడంలో న్యాయ సేవా సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం రామన్నపేట మండల న్యాయ సేవా కమిటీ కృషి కొనసాగిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.



## ఎలినినో ప్రభావంతో ఏర్పడ్డ కరువును దృష్టిలో పెట్టుకొని బీబీనగర్ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి

- **ప్రభుత్వం సలహాలు, సూచనలకే పరిమితం కాకుండా తక్షణమే కరువు నివారణా చర్యలు చేపట్టాలి**
- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 24(ప్రజా-క్షేత్రం):** ఎలినినో ప్రభావం వల్ల ఏర్పడ్డ వర్షాభావంతో బీబీనగర్ మండలంలో అనేక గ్రామాలు తీవ్రమైన కరువు చాయలను ఎదుర్కొంటున్నయని, తక్షణమే బీబీనగర్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి, కరువు నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటి రెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం రోజున మండలంలోని జమీలపేట గ్రామంలో వరి పొలాలను సిపిఎం నాయకత్వం పరిశీలించింది. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ ఎలినినో ప్రభావంతో రాష్ట్రమంతటా చలికాలంలో వేసవికాలం తలపిస్తుందని అన్నారు. వర్షాకాలం వేసిన పంటలు భూగర్భ జలాల నీటిమట్టం తగ్గి, దానికి తోడు కరెంటు కోతలతో పంటలు తీవ్రంగా నష్టపోయాయని దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డారని అన్నారు. గత ప్రభుత్వాన్ని నిందిస్తూ కాలయాపన చేసుడు బంద్ చేసి తక్షణమే రైతాంగాన్ని, రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు కావలసిన పద్ధతుల్లో కరువులు నివారణ చర్యలు చేపట్టాలని, పంట నష్టపోయిన వివిధ రకాల పంటలు వేసిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. యాసంగి సీజన్ లో మరిన్ని ఎండలు తీవ్రమయ్యే పరిస్థితులు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెపుతున్న ఈ తరుణంలో ప్రభుత్వం కాలయాపన చేయకుండా నీరు వచ్చేటువంటి మార్గాన్ని అన్వేషించి అందుకోసం కావలసిన నిధులు వెచ్చించి నీళ్లు రప్పించాలని డిమాండ్ చేశారు. కాలేశ్వరం బ్యారేజ్ కు సంబంధించి కుంగిపోయిన మూడు ఫిల్లర్లను మరమ్మత్తు చేయకుండా ప్రభుత్వమే కరువుకు కారణమైందని అన్నారు. శామీర్ పేట చెరువును రిజర్వాయర్ చేసి అందులోకి గోదావరి జలాలను మళ్లించి బొమ్మలరామారం, బీబీనగర్ మండలాల తోపాటు మేడ్చల్ జిల్లాకు సంబంధించిన కీసర, ఘట్కేసర్ మండలాలకు సాగు, తాగునీరు అందించేందుకు అవకాశం ఉన్న ఈ ప్రాజెక్టుకు తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాజకీయ విమర్శలు మాని చిత్తశుద్ధితో ఎలినినోతో తీవ్రమైన నష్టానికి గురైన రైతాంగానికి, ప్రజలకు చేయాల్సిన సాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, మండల నాయకులు బండారు శ్రీరాములు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్,నాయకులు చినాల బాలయ్య,ఎర్రనోళ్ళ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టానుసారంగా ఇసుక దందా మేడారంలో రాత్రి.. పగలు తోడేస్తున్నారు

- **ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక ర్యాంపు నిర్వహణపై అధికారుల దృష్టి ఎటు పోతుంది ?**
- **చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**



**తాడ్వాయి ప్రజాక్షేత్రం** ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం పరిసర ప్రాంతంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఇసుక ర్యాంపు నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జంపన్న వాగులో ఇష్టం వచ్చినట్లుగా పద్ధతి లేకుండా మేడారంలో చుట్టు ప్రక్కల గ్రామాల రైతులకు పొలంలో ఉన్న మోటార్లకు నష్టం వాటిల్లుతున్నది ఇప్పటికే ఇసుక తీయడం వల్ల మోటర్ లో నీళ్లు రావడం లేదు వరి తవ్వకాలు, రవాణా, విక్రయాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని, పర్యావరణానికి, స్థానిక గిరిజన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు చేపట్టే ముందు సంబంధిత శాఖల అనుమతులు, పర్యావరణ నిబంధనలు, గిరిజన ప్రాంతాలకు వర్తించే చట్టాలను తప్పని సరిగా పాటించాలి. గ్రామసభ తీర్మానం అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేపట్టకుండా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని కోరుతున్నారు.మేడారం పరిసర vప్రాంతాల్లో ఇసుక ర్యాంపు నిర్వహణకు సంబంధించి పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన స్థానికులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇసుక ర్యాంపుకు అనుమతులు, నిర్వహణ బాధ్యతలు, స్థానిక గిరిజనుల హక్కులపై సంబంధిత అధికారులు స్పష్టతనివ్వాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎల్‌నినో ప్రభావం.. రైతులు అప్రమత్తంగా ఉండాలి!

- **వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలి**
- **సోంపల్లిలో రైతులకు అవగాహన కార్యక్రమం.. పాల్గొన్న ఏడీఏ తాతారావు, ఏఈఓ పవన్, ఉత్తమ రైతు గాదె నర్సిరెడ్డి**

**బూర్గంపాడు,అక్టోబర్ 24 (ప్రజాక్షేత్రం):** వాతావరణ మార్పులు,ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న వ్యవసాయ సీజన్‌లో రైతులు ఎలాంటి పంటలు సాగు చేసుకోవాలి? తక్కువ నీటి లభ్యత ఉన్న పరిస్థితుల్లో ఏ పంటలు అనుకూలంగా ఉంటాయి? పంటల ఎంపికలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే అంశాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామంలో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలను రూపొందించుకోవాలని, ముందస్తు జాగ్రత్తలతో సాగు చేపట్టడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని ఈ సందర్భంగా వివరించారు.ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం, ఉష్ణోగ్రతలు, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశాల నేపథ్యంలో రైతులు పంటల సాగుపై ముందుగానే సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం ప్రధానంగా చర్చించింది.

**పంటల ఎంపికలో ముందుచూపు అవసరం**

ఏడిఎ తాతారావు మాట్లాడుతూ, వ్యవసాయంలో పంటల ఎంపిక అత్యంత కీలకమని, అందుబాటులో ఉన్న నీటి వనరులు, నేల స్వభావం, స్థానిక వాతావరణ పరిస్థితులు, మార్కెట్‌లో పంటలకు ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.కేవలం సంప్రదాయ పద్ధతులపైనే ఆధారపడకుండా, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ నిపుణుల సలహాలు తీసుకోవడం ద్వారా సాగు ఖర్చులను నియంత్రించుకోవచ్చని వివరించారు.వర్షాలు ఆలస్యమయ్యే పరిస్థితులు లేదా వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, నీటి వినియోగాన్ని తగ్గించే పంటలు, స్థానిక పరిస్థితులకు అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటలపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.విత్తనాల ఎంపిక నుంచి పంట కోత వరకు ప్రతి దశలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం వల్ల అనవసర ఖర్చులను తగ్గించడంతో పాటు పంట దిగుబడిపై వాతావరణ ప్రతికూలతల ప్రభావాన్ని కొంతమేర తగ్గించుకోవచ్చని వివరించారు.

**నీటి సంరక్షణతోనే సాగుకు భరోసా**

ఉత్తమ రైతు గాదె నర్సిరెడ్డి మాట్లాడుతూ,వ్యవసాయంలో నీటి లభ్యత కీలకమని, అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, అవసరాన్ని బట్టి సాగునీటి ప్రణాళిక రూపొందించుకోవడం ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.వర్షాధార వ్యవసాయం చేసే రైతులు వాతావరణ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని తెలిపారు.పంటల వారీగా అవసరమైన సాంకేతిక సూచనలు పాటించడం, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ పెట్టుబడులను అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా సాగు వ్యయాన్ని తగ్గించుకునే అవకాశం ఉంటుందని వివరించారు.





**రైతులకు అవగాహన కల్పించడమే లక్ష్యం**

ఎల్‌నినో వంటి వాతావరణ పరిణామాలపై ముందస్తు అవగాహన కలిగి ఉండటం రైతులకు ఎంతో ప్రయోజనకరమని, పరిస్థితులకు తగిన విధంగా పంటల ఎంపికలో మార్పులు చేసుకోవడం ద్వారా వ్యవసాయంలో ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కోవచ్చని కార్యక్రమంలో పాల్గొన్నవారు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, అనుభవజ్ఞులైన రైతుల సలహాలను పరిగణనలోకి తీసుకొని సాగు చేపట్టాలని సూచించారు. సోంపల్లి గ్రామంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా రానున్న కాలంలో పంటల ఎంపిక, నీటి వినియోగం, వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళిక రూపొందించుకోవడం వంటి అంశాలపై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రయత్నించారు.వాతావరణ ముందుగానే అంచనా వేసుకొని, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ రైతులు ఆర్థికంగా నష్టపోకుండా వ్యవసాయం కొనసాగించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందించింది. ఈ కార్యక్రమంలో ఏడిఎ తాతారావు,ఏఈఓ పవన్, ఉత్తమ రైతు గాదె నర్సిరెడ్డి, సొసైటీ డైరెక్టర్ తోకల అనిత,మరియు గ్రామ పెద్దలు,రైతులు,యువత పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టుకు ఏదుల నుంచి నీరు

- **ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి ఫలితం**
- **రైతులకు,ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు**

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులోని ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు నీటిని అందించే నిర్ణయం మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ, నిరంతర కృషి వల్లే సాధ్యమైందని నారాయణపూర్ మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేఘవత్ రెడ్యా నాయక్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, రైతుల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.సాగునీటి ప్రాజెక్టులపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలుమార్లు నిర్వహించిన సమీక్షల నేపథ్యంలో ఏదుల రిజర్వాయర్ నుంచి రోజుకు 0.5 టీఎంసీల చొప్పున 60 రోజుల పాటు మొత్తం 30 టీఎంసీల నీటిని డిండి ప్రాజెక్టుకు అందించే నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని తెలిపారు. ప్రాజెక్టు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.డిండి ప్రాజెక్టు పనులు పూర్తయితే చర్లగూడెం రిజర్వాయర్ వరకు నీరు చేరుతుందని, తద్వారా జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందడంతో పాటు ప్రజల తాగునీటి అవసరాలు కూడా తీరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యం మెరుగుపడి, రైతుల కష్టాలు తగ్గడంతో పాటు ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కీలక నిర్ణయం తీసుకోవడంలో సహకరించిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారికి, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘవత్ రెడ్యా నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి



ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

## సీఎం ఏసీ గదుల్లో సమీక్షలు కాదు.. క్షేత్రస్థాయిలో పర్యటించాలి

- **కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తిట్టుకోవడం ఆపి ప్రజా సమస్యల మీద దృష్టి పెట్టాలి.**
- **కొత్త పింఛన్లు ఎప్పుడు ఇస్తారు.?**
- **ఎల్‌నినో ముప్పుపై ముందస్తు కార్యాచరణ ఏదీ.?**
- **మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు**

**రాయపోల్ అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** రైతులు విద్యుత్ కష్టాలతో అల్లాడుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే రోజుల్లో విద్యుత్, సాగునీరు, తాగునీటి సమస్యలు తీవ్రతరం అయ్యే అవకాశమున్నందున కార్యాలయాల్లో ఏసీ గదుల్లో సమీక్షలు చేయడంమాని, గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించాలని ప్రభుత్వానికి సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పరస్పర విమర్శలు పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని అన్నారు.శనివారం రాయపోల్ మండలం ఎల్కల్, వడ్డేపల్లి, వీరారెడ్డిపల్లి, వీరానగర్,కొత్తపల్లి,కృష్ణసాగర్,ఆరెపల్లి గ్రామాల్లో పర్యటించిన ఎంపీ సుమారు రూ.1.40 కోట్ల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరాలోపు కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని రఘునందన్‌రావు విమర్శించారు. అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలి.విద్యుత్ సరఫరా సమస్యలతో రైతులు పంట నష్టాలను ఎదుర్కొంటున్నారని ఎంపీ అన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని,కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో ప్రతి ఇంటికీ 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా అందించి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బైరి శంకర్,మండల అధ్యక్షులు మంకిడి స్వామి, ఆయా గ్రామాల సర్పంచులు వెంకటయ్య,రేణుక రాజుగౌడ్,రొయ్యల సుగుణ శ్రీను,శశికాంత్,శ్యామల మల్లేష్,దివ్య కృష్ణ, ఉప సర్పంచ్లు స్వామి, వీరేష్,నాయకులు విభిషన్ రెడ్డి, వంశీకృష్ణ గౌడ్,వెంకట్ గౌడ్,నీల స్వామి,గజ్వేల్ రామచంద్రం,గణేష్,నర్సింలు,లక్ష్మణ్,రాజిరెడ్డి, వార్డు సభ్యులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## నవంబర్‌లో శుభ ముహూర్తాలు ఇవే.. పెళ్లిళ్లు, గృహప్రవేశాలకు అనుకూల రోజులు!

**హైదరాబాద్ అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** నవంబర్ 10 నుంచి కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో శుభకార్యాలకు అనుకూలమైన ముహూర్తాలు ఉన్నాయని పంచాంగకర్తలు తెలిపారు. పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, ఉపనయనాలు తదితర శుభకార్యాలు నిర్వహించేందుకు నవంబర్, డిసెంబర్ నెలల్లో కలిపి పలు అనుకూల తేదీలు ఉన్నట్లు పేర్కొన్నారు.

**శుభ ముహూర్తాల తేదీలు:**

నవంబర్: 12, 13, 14, 15, 16, 17, 18, 20, 21, 22, 25, 26, 27 తేదీలు.

డిసెంబర్: 2, 3 తేదీలు.

మొత్తం 15 తేదీలను శుభకార్యాలకు అనుకూలమైనవిగా పేర్కొన్నారు. అయితే, వివాహం లేదా ఇతర శుభకార్యాల ముహూర్తం నిర్ణయించేటప్పుడు వ్యక్తిగత జాతక బలం, తిథి, నక్షత్రం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని జ్యోతిష్య పండితుల సలహా తీసుకోవాలని సూచించారు.



## యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ సంస్థ స్పెషల్ జడ్జి ఫోక్సో చట్టాల గురించి వివరణ

**యాదాద్రి భువనగిరి,అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి స్పెషల్ జడ్జి మరియు ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మిలింద్ కాంబ్లె జిల్లా కోర్టు భవనములో పొక్సో కేసులు, బాధితుల సంరక్షణ, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశములో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత, జువెనైల్ జస్టిస్ బోర్డు న్యాయమూర్తి స్వాతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు బండారు జయశ్రీ, ప్రత్యేక పి పి జి. రవీందర్ రెడ్డి, భువనగిరి రూరల్ సి ఐ. చంద్రబాబు, యాదగిరిగుట్ట సి. ఐ భాస్కర్, ఎస్. ఐ. రవి, భరోస కేంద్రం ఇన్స్పెక్టర్ మరియు కౌన్సిల్, లైసన్ ఆఫీసర్స్ శ్రీనివాస్, కవిత పాల్గొన్నారు .ఈ సమావేశములో పొక్సో కేసుల పరిష్కారములో జాప్యం లేకుండా తీసుకోవాల్సిన చర్యలు,బాధితుల పరిహారం, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ పై తగిన సూచనలను అధికారులకు ఇచ్చారు మరియు డిసెంబర్ 12వ తేదిన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారానికి పోలీసు యంత్రాంగం కృషి చేయాలని తెలిపారు.



# బషీర్‌బాగ్‌లో రాముడి విగ్రహం తొలగింపు.. బందోబస్తు మధ్య తరలింపు"

- హైదరాబాద్ బషీర్‌బాగ్ చౌరస్తాలో రాముడి విగ్రహం తొలగింపు
- విజయదశమి నాడు హిందూ సంఘాలు ఏర్పాటు చేసిన విగ్రహం
- అనుమతులు లేవంటూ ఎంబీటీ నేతల అభ్యంతరం
- పేరు మార్పు వివాదం నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు
- క్రేన్ సహాయంతో విగ్రహాన్ని తొలగించిన ఆలయ సిబ్బంది

**హైదరాబాద్ అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన శ్రీరాముడి విగ్రహాన్ని శనివారం అధికారులు తొలగించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా ప్రతిష్ఠించిన ఈ విగ్రహం చుట్టూ పేరు మార్పు వివాదం నెలకొనడంతో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. విశ్వహిందూ పరిషత్‌తో అనుబంధం ఉన్న భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని కూడలిలోని అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, బషీర్‌బాగ్‌ను ఇకపై "శ్రీరామ్ చౌక్"గా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పరిణామం నగరంలో రాజకీయ వివాదానికి దారితీసింది. విగ్రహ ఏర్పాటు, పేరు మార్పు ప్రతిపాదనపై మజ్లిస్ బచావో తెహ్రీక్ (ఎంబీటీ) నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసీ లేదా నగర పోలీసుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా విగ్రహాన్ని ఎలా ఏర్పాటు చేస్తారని ఆ పార్టీ అధికార ప్రతినిధి అంజద్ ఉల్లా ఖాన్ ప్రశ్నించారు. కూడలి పేరు మార్పుపై ప్రకటనలు వస్తున్నా అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన నిలదీశారు. విగ్రహ ఏర్పాటుకు సంబంధించి ఏవైనా అధికారిక ప్రతిపాదనలు ఉన్నాయా అని ఆయన స్పష్టత కోరారు. అభ్యంతరాలు వ్యక్తమై వివాదం తీవ్రతరం కావడంతో అధికారులు రంగంలోకి దిగారు. శనివారం ఉదయం ఆలయ సిబ్బంది క్రేన్ సహాయంతో శ్రీరాముడి విగ్రహాన్ని జాగ్రత్తగా తొలగించి లారీలోకి తరలించారు. ఈ ప్రక్రియ మొత్తాన్ని పోలీసులు దగ్గరుండి పర్యవేక్షించారు. సమీపంలోని కనకదుర్గమ్మ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ముగిసిన కొద్ది రోజులకే ఈ ఘటన చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది.



# లెదర్ ఇండస్ట్రీకి బూస్ట్

**హైదరాబాద్ అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** తెలంగాణలో తోలు పరిశ్రమల అభివృద్ధి, ఆధునిక పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో లెదర్ పరిశ్రమలకు అవసరమైన సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు పలు ప్రతిపాదనలను పరిశీలించి, సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో లెదర్ కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. తోలు పరిశ్రమలకు అవసరమైన ఉమ్మడి సదుపాయాలను ఒకే చోట అందుబాటులోకి తీసుకురావడం ద్వారా తయారీ కార్యకలాపాలకు తోడ్పాటు లభించేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.




### రుక్మాపూర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో టానరీలు

కరీంనగర్ జిల్లా రుక్మాపూర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా చర్మశుద్ధి పరిశ్రమలను ఏర్పాటు చేసే అంశాన్ని మంత్రి ప్రస్తావించారు. పరిశ్రమల అవసరాలు, అందుబాటులో ఉన్న వనరులు, మౌలిక సదుపాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకెళ్లాలని సూచించారు.

### జమ్మికుంట, ఆర్మూర్‌లో ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ప్రతిపాదన

జమ్మికుంట, ఆర్మూర్ ప్రాంతాల్లో ప్లగ్ అండ్‌ప్లే విధానంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ విధానం ద్వారా పరిశ్రమలకు అనువైన స్థలాలు, అవసరమైన ప్రాథమిక సదుపాయాలను సమన్వయంతో అందించే అవకాశాలను పరిశీలించనున్నారు.

### గతంలో కేటాయించిన భూములపై ఆరా

లెదర్ కార్పొరేషన్‌కు గతంలో కేటాయించిన భూముల వివరాలతో పాటు, ప్రస్తుతం వాటి వినియోగం, స్థితిగతులపై సమగ్ర నివేదిక సమర్పించాలని శ్రీధర్ బాబు అధికారులను కోరారు. భూముల ప్రస్తుత పరిస్థితిపై స్పష్టత తీసుకుని, వాటిని పరిశ్రమల అభివృద్ధికి ఎలా వినియోగించుకోవచ్చో పరిశీలించనున్నట్లు ఈ సమీక్షలో చర్చించారు. లెదర్ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పాటుపై ఈ సమీక్షలో ప్రధానంగా దృష్టి సారించారు.

# పేదలకు ఉచితంగా మెగా వైద్య శిబిరం

- పొద్దుటూరులో ఆదివారం నిర్వహణ.. పలు రకాల వైద్య పరీక్షలు ఉచితం.

**శంకర్ పల్లి అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ కోకాపేట్ ఏకం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా గ్రామస్తులకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో సూరకంటి రామిరెడ్డి, సురకంటి శశికాంత్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 25వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు పొడుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్.పి.హెచ్.ఎస్)లో వైద్య శిబిరం ప్రారంభం కానుంది. ఈ శిబిరంలో భాగంగా పలు రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. మహిళల ఆరోగ్యానికి సంబంధించి పాప్ స్మియర్ పరీక్ష, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్, మామోగ్రఫీ వంటి పరీక్షలతో పాటు అల్ట్రాసౌండ్, పొత్తికడుపు, పెల్విస్ సంబంధిత పరీక్షలు, డిజిటల్ ఎక్స్‌రే ఛాతీ పరీక్షలు అందుబాటులో ఉంటాయి. అలాగే అవసరమైన వారికి ఇతర వైద్య




పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సమస్యలను గుర్తించేందుకు వైద్య బృందం సేవలందించనుంది. శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలు, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయుల పరీక్షలు, కంటి పరీక్షలు, దంత పరీక్షలు, ఈసీజీ తదితర సేవలు కూడా అందించనున్నారు. ఎముకలు, కీళ్లు, చర్మం, గుండె సంబంధిత సమస్యలపై వైద్యుల సలహాలు పొందే అవకాశం కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంతో పాటు ముందస్తు పరీక్షల ద్వారా వ్యాధులను గుర్తించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సర్పంచ్ బండ లక్ష్మి నర్సింహా తెలిపారు ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారు.

# 18 జిల్లాలు.. 331 మండలాల్లో తీవ్ర కరువు!

- ముందస్తు హెచ్చరికలు బేఖాతరు చేసిన సర్కార్
- ఎండిపోయిన ఆరు వేలకుపైగా చెరువులు
- అటవీ ప్రాంతాల్లోనూ తీవ్ర నీటి ఎద్దడి.. అల్లాడుతున్న వన్యప్రాణులు
- ఉత్తర తెలంగాణతో పోలిస్తే దక్షిణ తెలంగాణలో ఎక్కువ దుర్భిక్షం

**తెలంగాణ బ్యూరో అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంలోని 18 జిల్లాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. వానకాలంలో 24 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం రాష్ట్రంలో 331 మండలాల్లో కరువు పరిస్థితులు ఉన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది తీవ్ర కరువు పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉన్నదని వాతావరణ నిపుణులు ముందుగానే అంచనా వేశారు. గతంలో ఏ సంవత్సరాల్లో ఎల్ నినోతో ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి, ప్రస్తుత పరిస్థితి ఎలా ఉండబోతున్నదో వివరించారు. వానకాలం ముం దే నిపుణులు హెచ్చరించినప్పటికీ సర్కార్ పెడచెవిన పెట్టింది. కురిసిన ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టాల్సిందిపోయి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఒక సమయంలో కృష్ణా, గోదావరి నదులు నిండుగా ప్రవహించినప్పటికీ ఆ నీటిని ఎత్తిపోయకుండా మీనమేషాలు లెక్కించింది. నీటిని ఎప్పటికప్పుడు ఎత్తిపోసి రిజర్వాయర్లు, చెరువులు నింపాలని బీఆర్‌ఎస్ నేతలు ఎంతమొత్తుకున్నా వినిపించుకోలేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా చివర్లో నీటిని ఎత్తిపోసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. వానలు లేకపోవడంతో నదుల్లో ప్రవాహం తగ్గిపోయింది. సర్కార్ నిర్లక్ష్యం ఫలితాన్ని ఇప్పుడు ప్రజలతోపాటు అడవుల్లోని వన్యప్రాణులు సైతం అనుభవించాల్సిన దుస్థితి నెలకొన్నది. ఉత్తర తెలంగాణలోని జిల్లాలతో పోలిస్తే దక్షిణ తెలంగాణ జిల్లాల్లో కరువు పరిస్థితులు మరింత తీవ్రంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ప్రధానంగా నల్లగొండ, జోగుళాంబ గద్వాల, వనపర్తి, మేడ్చల్ మలాజిగిరి, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అంతటా కరువు చాయలు అలముకున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ 23 నాటికి 24 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్ నుంచి ఇప్పటివరకు సాధారణ వర్షపాతం 812.5 మిల్లీమీటర్లు కాగా.. 618.7 మిల్లీమీటర్ల వర్షమే కురిసింది. 33 జిల్లాల్లో 18 జిల్లాలు లోటు వర్షపాతం



జాబితాలో ఉన్నాయి. జోగులాంబ గద్వాల 41 శాతం, నారాయణపేట, హనుమకొండ 35, నల్లగొండ జిల్లాలో 37, హైదరాబాద్ నగరంలో 27, మేడ్చల్ జిల్లాలో 33, రంగారెడ్డిలో 14 శాతం చొప్పున లోటు వర్ష పాతం నమోదైంది.

### వన్యప్రాణులకూ తీవ్ర నీటి సమస్య

రాష్ట్రంలోని అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ ఏటూరునాగారం, కిన్నెరసాని, కాసు బ్రహ్మానందరెడ్డి, మహావీర్ హరిణ వనస్థలి, మృగవని జాతీయ పారులు, మంజీరా మొసళ్ల అభయారణ్యం, ప్రాణహిత, పాకాల, పోచారం అభయారణ్యాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్నది. అడవుల్లోని సహజ నీటి వనరులు, చెరువులు, వాగులు ఎండిపోయాయి. రాష్ట్రంలో అధికారికంగా 21,500 సాగునీటి చెరువులున్నాయి. అయితే వీటిలో ప్రస్తుతం కేవలం 550 చెరువుల్లో మాత్రమే నీళ్లున్నాయి. మహబూబ్ జిల్లాలో 331 చెరువులకుగాను 8 మాత్రమే నిండుగా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలో 105 చెరువుల్లో మూడింటిలో మాత్రమే పూర్తిగా నీళ్లున్నాయి. మేడ్చల్ మలాజిగిరి జిల్లాలో 97 చెరువులు, జయశంకర్ భూపాలపల్లిలో 367, వరంగల్ రూరల్ 351 చెరువులు ఉండగా, వీటిలో కేవలం నాలుగేసి చెరువుల్లో మాత్రమే నీళ్లు ఉన్నాయి. వరంగల్ అర్బన్ 649 గాను 5 చెరువుల్లో మాత్రమే నిండుగా నీరుంది. వనపర్తిలో 222, వికారాబాద్‌లో 310 చెరువుల్లో 6 చొప్పున చెరువులు నిండుగా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న 275 చెరువుల్లో కేవలం 7 మాత్రమే పూర్తిగా నిండాయి. దాదాపు 6,123 చెరువుల్లో చుక నీరు లేదు.

# హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైన మహిళా జర్నలిస్టుల జాతీయ సదస్సు!

- వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మహిళా జర్నలిస్టులు హాజరు
- నిర్భయంగా ప్రశ్నించే గొంతుకలను అణచివేయలేరు:మంత్రి సీతక్క
- ప్రజాస్వామ్య పరిరక్షణ, అణగారిన వర్గాల గొంతుకను బలంగా వినిపించడంలో మహిళా జర్నలిస్టుల పాత్ర కీలకం: విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జి.రాధారాణి
- మహిళలలు నిర్భయంగా నేతృత్వం వహించాలి: మల్కాజిగిరి కమిషనర్ సుమతి

**హైదరాబాద్ అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడంలో, సమాజంలో అణగారిన వర్గాల గొంతుకను బలంగా వినిపించడంలో మహిళా ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ), మీడియా ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఇండియా (మెఫీ), తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని టూరిజం ప్లాజా హోటల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న మహిళా జర్నలిస్టుల జాతీయ సదస్సు శనివారం ఘనంగా ప్రారంభమైంది. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళా పాత్రికేయులు హాజరయ్యారు. జాతీయ సెమినార్ ప్రారంభోత్సవ సభలో రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ అధ్యక్షురాలు జస్టిస్ జి. రాధారాణి, మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి (ఐపీఎస్), తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, కర్ణాటక మీడియా అకాడమీ చైర్‌పర్సన్ ఆయేషా ఖానమ్, ఐ జె యు స్టీరింగ్ కమిటీ సభ్యులు డి.అమర్, ఎస్.ఎన్.సిన్హా, ఐజేయు అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ జమ్మూ, సెక్రెటరీ జనరల్ డి. సోమసుందర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు కె.విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ హాజరయ్యారు. సీనియర్ జర్నలిస్టులు స్వప్న, టీయూడబ్ల్యూజే మహిళా విభాగం కన్వీనర్ రాజేశ్వరి కళ్యాణం, అత్తలూరి అరుణ, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### నిజాలను నిగ్గుతేల్చడమే జర్నలిజం కర్తవ్యం: జస్టిస్ రాధారాణి

దస్సులో జస్టిస్ జి. రాధారాణి కీలక ఉపన్యాసం చేస్తూ... జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని . స్వతంత్ర పత్రికారంగం లేకుండా ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు. ప్రశ్నించే తత్వమే పత్రికారంగానికి ప్రాణవాయువని, నిష్పాక్షికమైన వాస్తవాలను సమాజం ముందుంచడమే జర్నలిస్టుల కర్తవ్యమని అన్నారు. రాజ్యాంగంలోని అధికరణ 19(1)(ఎ) భావ ప్రకటనా స్వేచ్ఛను ప్రసాదిస్తే, అధికరణ 19(2) బాధ్యతాయుతమైన పరిమితులను నిర్దేశించిందని గుర్తుచేశారు. డిజిటల్ మాధ్యమాలు విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో అసత్య ప్రచారాలు, డీప్‌ఫేక్, ఏఐ సాంకేతికత వల్ల విశ్వసనీయతకు ముప్పు వాటిల్లుతోందని, వాస్తవాల పరిశీలన (ఫ్యాక్ట్ చెకింగ్) ఎంతో అవసరమని సూచించారు. కార్యాలయాల్లో పని ప్రదేశ వేధింపుల నిరోధక (పోష్) చట్టాన్ని మీడియా సంస్థలు పక్కాగా అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు తగిన రక్షణ, వృత్తిపరమైన సమాన అవకాశాలు కల్పించాలని పిలుపునిచ్చారు.



### ప్రశ్నించే హక్కును ఎవరూ కాలరాయలేరు: మంత్రి సీతక్క

రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ... భయంతో ఏ మహిళా తన గొంతును నొక్కేసుకోకూడదని స్పష్టం చేశారు. చేతిలో మైక్ పట్టుకున్న మహిళ శత్రువు కాదని, సమాజ హితం కోసం నిలదీసే పాత్రికేయులు వ్యవస్థకు ఎన్నటికీ ముప్పు కారని ఆమె ఉద్ఘాటించారు. "మహిళల ప్రగతిని బట్టే ఆ సమాజ ప్రగతి ఆధారపడి ఉంటుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఏనాడో చెప్పారు. మేం రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసమే పోరాడుతున్నాం తప్ప, ఎవరి భిక్షనూ కోరడం లేదు" అని తేల్చి చెప్పారు. విధి నిర్వహణలో మహిళా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, వ్యక్తిత్వ హననం వంటి చర్యలను తీవ్రంగా ఖండించారు. వృత్తిపరమైన హక్కుల పరిరక్షణ కోసం మహిళా జర్నలిస్టులంతా ఐక్యంగా పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు.

### న్యాయం కోసం నిలబడే శక్తి మహిళలకుంది: ఐపిఎస్ సుమతి

మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ సుమతి (ఐపీఎస్) మాట్లాడుతూ... మహిళలు ప్రతి సమస్యను సమగ్ర కోణంలో విశ్లేషించే సామర్థ్యం కలిగి ఉంటారని, వారు కేవలం డెస్క్‌లకు మాత్రమే పరిమితం కాకుండా ఫీల్డ్ రిపోర్టింగ్‌లో ముందుండి నిర్భయంగా, నేతృత్వం వహిస్తూ ప్రజాస్వామ్యానికి సరికొత్త దిశానిర్దేశం చేయాలని కోరారు.మహిళలు అన్నింటిని అధిగమిస్తేనే ముందుకు వచ్చే పరిస్థితులు వుంటాయని వివరించారు. వివిధ రంగాలలో మహిళలు రాణించడం సాధారణ విషయం కాదని, అనేక అవాంతరాలను అధిగమించాల్సి ఉంటుంది అని చెప్పారు.కర్ణాటక మీడియా అకాడమీ చైర్‌పర్సన్ ఆయేషా ఖానమ్ మాట్లాడుతూ... న్యూస్‌రూమ్‌లలో మహిళా జర్నలిస్టులు తమ ప్రాధాన్యాన్ని నిరూపించుకోవాలని, సానుభూతితో కూడిన మానవీయ కథనాలను సమాజానికి అందించాలని పేర్కొన్నారు. అంతకుముందు ఐజేయూ అధ్యక్షుడు బల్వీందర్ సింగ్ జమ్ము ప్రారంభోపన్యాసం చేస్తూ క్షేత్రస్థాయిలో మహిళా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలను వివరించారు. ఇటీవల రీతిక చోప్రా వంటి జర్నలిస్టులు ఎన్నికల సంఘం, ఎస్ ఐ ఆర్ గురించి నిర్భయంగా కథనాలు రాసారని గుర్తు చేశారు.

# మారుతి విక్టోరిస్ 'ఆరమ్' ఎడిషన్ విడుదల.. ఏం మారిందంటే..?

- యాక్సెసరీ కిట్ ధర రూ.22,990
- కాపర్ ఇన్‌సర్ట్‌లు, క్రోమ్ అలంకరణలతో కొత్త లుక్
- 3డీ క్యాబిన్ మ్యాట్లు, బూట్ మ్యాట్, ట్రంక్ గార్డ్
- 1.5 లీటర్ల స్ట్రాంగ్ హైబ్రిడ్ ఇంజిన్ కొనసాగింపు
- - తొలి ఏడాదిలో 1,47,602 యూనిట్ల విక్రయాలు



**హైదరాబాద్ అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి తన మిడ్‌సైజ్ ఎస్‌యూవీ విక్టోరిస్ తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆరమ్ ఎడిషన్‌ను భారత్‌లో విడుదల చేసింది. ఈ ప్రత్యేక ఎడిషన్ కోసం రూ.22,990 ధరతో యాక్సెసరీ కిట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. విక్టోరిస్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్ ఆధారంగా దీన్ని రూపొందించింది. సాధారణ విక్టోరిస్ ధరలు ఎక్స్‌షోరూమ్‌లో రూ.10.50 లక్షల నుంచి రూ.19.99 లక్షల వరకు ఉన్నాయి. ఆరమ్ ఎడిషన్‌లో ప్రధానంగా కారు రూపురేఖలకు సంబంధించిన మార్పులు చేశారు. ముందు, పక్క, వెనుక స్కిడ్ ప్లేట్లతోపాటు వీల్ ఆర్చ్‌లపై కాపర్ రంగు ఇన్‌సర్ట్‌లను ఇచ్చారు. ముందు గ్రిల్, ఫెండర్లు, బంపర్లు, బాడీ సైడ్ మౌల్డింగ్‌లు, డోర్ వైజర్లకు క్రోమ్ అలంకరణలు జోడించారు. కారులో ఆల్‌వెదర్ 3డీ క్యాబిన్ మ్యాట్లు, 3డీ బూట్ మ్యాట్, వెనుక ట్రంక్ సిల్ గార్డ్‌ను కూడా అందిస్తున్నారు. ఆరమ్ అనే పేరు లాటిన్ భాషలో బంగారాన్ని సూచిస్తుంది. ఈ ఎడిషన్ ద్వారా విక్టోరిస్ తొలి ఏడాది విజయాన్ని సంస్థ గుర్తుచేస్తోంది. ఈ ప్రత్యేక ఎడిషన్‌లో ఇంజిన్ లేదా గేర్‌బాక్స్ మార్పులు చేయలేదు. ఇందులో 1.5 లీటర్ల పెట్రోల్ ఇంజిన్, ఎలక్ట్రిక్ మోటార్, లిథియంఅయాన్ బ్యాటరీతో కూడిన స్ట్రాంగ్ హైబ్రిడ్ వ్యవస్థనే కొనసాగిస్తున్నారు. ఈ వ్యవస్థ గరిష్ఠంగా 116 హెచ్‌పీ శక్తిని, 122 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈసీవీటీ ట్రాన్స్‌మిషన్‌తో పాటు ఈవీ మోడ్ సదుపాయం కూడా ఉంది. విక్టోరిస్ సాధారణ శ్రేణిలో పెట్రోల్, సీఎన్‌జీ ఆప్షన్లు సైతం అందుబాటులో ఉన్నాయి. అయితే, ప్రస్తుతం ప్రకటించిన ఆరమ్ ఎడిషన్ స్ట్రాంగ్ హైబ్రిడ్ వేరియంట్‌పై ఆధారపడి ఉంటుంది. విక్టోరిస్ తొలి ఏడాదిలో మొత్తం 1,47,602 కార్ల అమ్మకాలు నమోదయ్యాయి. కొత్తగా విడుదలైన ప్యాసింజర్ వాహనాల్లో తొలి ఏడాది అత్యధిక అమ్మకాలు సాధించిన మోడల్‌గా నిలిచిందని మారుతి సుజుకి తెలిపింది. 2026 జనవరిలో అత్యధికంగా 15,240 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఏడాదిలో చాలా నెలలు అమ్మకాలు 10 వేల నుంచి 13 వేల యూనిట్ల మధ్య కొనసాగాయి. ఈ నేపథ్యంలో ప్రత్యేక ఎడిషన్‌ను తీసుకొచ్చింది.

# చేవెళ్లలో 90 ఏళ్ల వృద్ధురాలి బంగారం లాక్కున్న మహిళ అరెస్ట్

**చేవెళ్ల అక్టోబర్ 24(ప్రజాక్షేత్రం):** చేవెళ్ల మండలం పల్గుట్టలో 90 ఏళ్ల వృద్ధురాలి వద్ద బంగారం లాక్కెళ్లిన పాత నేరస్తురాలు బైండ్ల బాలమ్మను పోలీసులు 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం, పల్గుట్ట గ్రామంలో 90 ఏళ్ల వృద్ధురాలి బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కొని పరారైన నిందితురాలిని చేవెళ్ల పోలీసులు కేసు నమోదైన 24 గంటల్లోనే గుర్తించి, అదుపులోకి తీసుకుని, న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

### నిందితురాలి వివరాలు:

బైండ్ల బాలమ్మ, భర్త వెంకటయ్య, వయస్సు 53 సంవత్సరాలు, వృత్తి: కూలీ, కులం: ఎస్సీ-బైండ్ల, నివాసం: ఇంటి నం. 312, కందవాడ గ్రామం, చేవెళ్ల మండలం, రంగారెడ్డి జిల్లా.

### కేసు వివరాలు:

శనివారం మధ్యాహ్నం సుమారు 14:00 గంటలకు పల్గుట్ట గ్రామానికి చెందిన సంకూరి అనిత, వయస్సు 45 సంవత్సరాలు, అంగన్‌వాడీ టీచర్, తన అత్తగారు వెంకటమ్మ, వయస్సు 90 సంవత్సరాలు, పాత ఇంటిలో ఒంటరిగా నివసిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుదారు ప్రతిరోజూ ఉదయం తన అత్తగారికి భోజనం పెట్టిన అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి విధులకు వెళ్తుంటారు. అదే విధంగా, 23.10.2026న ఉదయం సుమారు 09:00 గంటలకు తన అత్తగారికి భోజనం పెట్టి విధులకు వెళ్లారు. మధ్యాహ్నం సుమారు 14:00 గంటలకు గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ ఫోన్ చేసి, గుర్తు తెలియని మహిళ తన అత్తగారి ఇంట్లోకి ప్రవేశించి బంగారు ఆభరణాలను లాక్కొని పారిపోయిందని సమాచారం ఇచ్చాడు. వెంటనే ఇంటికి చేరుకుని విచారించగా, వృద్ధురాలు భోజనం చేస్తుండగా ఒక మహిళ ఇంట్లోకి ప్రవేశించి, భోజన పాత్రను పక్కకు జరిపి, జుట్టు సరిచేస్తున్నట్లు నటిస్తూ, అదును చూసుకుని ఆమె వద్ద ఉన్న సుమారు ఒక తులం బంగారు గుండ్లను బలవంతంగా లాక్కొని పారిపోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై ఫిర్యాదు స్వీకరించిన చేవెళ్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వేగంగా దర్యాప్తు నిర్వహించి, నిందితురాలు బైండ్ల బాలమ్మను కేసు నమోదైన 24 గంటల్లోనే గుర్తించి, అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

### దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ఇతర వివరాలు

పోలీసుల దర్యాప్తులో నిందితురాలు బైండ్ల బాలమ్మ గతంలో కూడా హత్య మరియు దొంగతనం కేసుల్లో ప్రమేయం కలిగి ఉన్నట్లు తెలిసింది. ఈ అంశాలకు సంబంధించి పోలీసులు తదుపరి వివరాలను పరిశీలిస్తున్నారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.



## తారా సుతారియా ఖాతాలో హ్యాట్రిక్ మూవీ..



గ్లామరస్ బ్యూటీ తారా సుతారియా వరుస పెట్టి క్రేజీ ప్రాజెక్ట్‌లు దక్కించుకుంటూ బాలీవుడ్‌లో దూసుకుపోతోంది. ఇటీవల కన్నడ స్టార్ యష్ ప్రధాన పాత్రలో నటించిన 'టాక్సిక్'తో ప్రేక్షకులను అలరించిన ఈ భామ.. తాజాగా ఓ బిగ్ ఆఫర్‌ను తన ఖాతాలో వేసుకుంది. బాలీవుడ్ హ్యాండ్‌సమ్ హీరో ఆదిత్య రాయ్ కపూర్ సరసన హీరోయిన్‌గా తారా సుతారియాను ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటిస్తూ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. అత్యంత తీవ్రమైన హింస, ఎమోషన్స్, గాఢమైన ప్రేమ కథ నేపథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో తారా సుతారియా సరికొత్త రోల్‌లో మెరిసిపోనుందని టాక్. ఇంతకుముందు 'మర్జావాన్' లాంటి మాస్ బ్లాక్‌బస్టర్ హిట్ అందించిన దర్శకుడు మిలాప్ మిలన్ జవేరీ, ప్రసిద్ధ నిర్మాత భూషణ్ కుమార్‌లతో తారా సుతారియా కాంబినేషన్ మళ్లీ కుదరడం విశేషం. అంతేకాకుండా 'ఏక్ విలన్ రిటర్న్స్' తర్వాత టీ-సిరీస్ లాంటి ప్రతిష్టాత్మక బ్యానర్‌లో తారా సుతారియా నటిస్తున్న మూడో చిత్రం ఇదే కావడం విశేషం. ఇంకా టైటిల్ ఖరారు చేసుకోని ఈ ప్రాజెక్ట్ ఒక పవర్‌ఫుల్ మ్యూజికల్ లవ్ స్టోరీగా రాబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఇందులో తారా సుతారియా, ఆదిత్య రాయ్ కపూర్ తొలిసారిగా స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటంతో అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ నెలకొంది. ఈ సినిమాలో తారా లుక్, నటన సరికొత్త స్థాయిలో ఉంటాయని టాక్. భూషణ్ కుమార్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రాన్ని ఈ ఏడాది చివర్లో సెట్స్ పైకి తీసుకెళ్లి, 2027లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## కామెంట్ చేసే హక్కు వాళ్ల కు ఎవరిచ్చారు?



మహిళలపై జరుగుతోన్న ట్రోలింగ్, లింగ వివక్షపై బాలీవుడ్ నటి కృతి సనన్ (Kriti Sanon) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీనా కపూర్ ఖాన్ (Kareena Kapoor Khan) వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోన్న 'వాట్ విమెన్ వాంట్' షోలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఓ ప్రకటనలో తాను ధరించిన దుస్తులు జాతీయ స్థాయిలో చర్చనీయాంశం కావడంపై కృతి స్పందించారు.

"సాధారణంగా నేను ట్రోల్స్‌ను అస్సలు పట్టించుకోను. విమర్శలు చేసేవారికి అనవసరమైన ప్రాధాన్యం ఇవ్వడం నాకు ఇష్టం ఉండదు. అయితే, ఆ రోజు (రాఖీ యాడ్‌లో) నేను వేసుకున్న డ్రెస్ ఇంత వివాదం సృష్టిస్తుందని అనుకోలేదు. ఏకంగా ఆరుగురు కూర్చుని చేసే ప్రైమ్‌టైమ్ న్యూస్ ప్యానెల్ చర్చగా మారింది. అది చూసి నేను షాక్ అయ్యా. 'అసలు నా చుట్టూ ఏం జరుగుతోంది' అని అనిపించింది. అందుకే, గట్టిగా స్పందించక తప్పలేదు" అని కృతి వివరించారు. మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలనేది పూర్తిగా వారి ఇష్టమేనని కృతి స్పష్టం చేశారు. "ఇది కేవలం నా సమస్య మాత్రమే కాదు. చాలా మంది అమ్మాయిలు ఇలాంటి ట్రోలింగ్‌ను ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న విషయాలకే మహిళలను టార్గెట్ చేయడం ఇటీవల బాగా పెరుగుతోంది. లావుగా ఉన్నా, సన్నగా ఉన్నా, పొట్టిగా ఉన్నా.. ఇలా ప్రతిదానికీ కామెంట్లు చేసేవాళ్లు ఎక్కువయ్యారు. కొంచెం బరువు పెరిగితే గర్భవతా? అని అడుగుతారు" అని నటి అసహనం వ్యక్తం చేశారు.

## 'సీన్' హంగామా



సూర్య, నజ్రియా నజీమ్ జంటగా నటించిన 'సీన్' నవంబరు 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. జిత్తు మాధవన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రమిది. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థతో కలిసి సూర్య, జ్యోతికలకు చెందిన జాగరం స్టూడియోస్ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఎన్వీఆర్ సినిమా సంస్థ విడుదల చేస్తోంది. దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా ఓ ప్రత్యేకమైన వినోద ప్రపంచాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తుందని సినీ వర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి సంగీతం: సుశిన్ శ్యామ్, ఛాయాగ్రహణం: వినీత్ అగస్టిన్.



## 'ఫైల్ నంబర్ 25'గా ఫౌజీ.. ఇండియాస్ బిగ్గెస్ట్ రెబల్ సోల్జర్‌గా ప్రభాస్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ'. తాజాగా ఈ సినిమా నుంచి ప్రభాస్‌కు సంబంధించిన పవర్ ఫుల్ పోస్టర్‌తో పాటు గ్లింప్స్ విడుదలై ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'అబే ఓ ఫిరంగీ! మై తేరా ఖూన్ లూంగా.. ఔర్ ఆజాదీ భీ.. ఛీన్‌కే..' అంటూ సాగే పవర్‌ఫుల్ డైలాగ్ ఈ గ్లింప్స్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడే వీరుడిగా ప్రభాస్ కనిపిస్తుండటంతో సినిమాపై అంచనాలు పెరుగుతున్నాయి. అంతే కాకుండా ఈ చిత్రాన్ని 'ఫైల్ నంబర్ 25'గా పరిచయం చేస్తూ 'ఇండియాస్ బిగ్గెస్ట్ రెబల్ సోల్జర్'గా ప్రభాస్‌ను ప్రెజెంట్ చేశారు.

కాగా.. ఈ మూవీలో ఇమాన్వి ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మిథున్ చక్రవర్తి, జయప్రద, అనుపమ్ ఖేర్, చైత్ర జె. ఆచార్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని ఎంతో గ్రాండ్‌గా నిర్మిస్తుంది. 2027 మార్చి 19న 'ఫౌజీ' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. స్వాతంత్ర్య పోరాట నేపథ్యంలోని ఈ కథలో ప్రభాస్ ఎలా కనిపించబోతున్నారోనన్న ఆసక్తి ఇప్పుడు వచ్చిన పోస్టర్, గ్లింప్స్‌తో క్యూరియాసిటీ మరింత పెరిగింది.

## అనుపమకు చేదు అనుభవం..



మలయాళ సినిమాతో ఇండస్ట్రీకి వచ్చిన ట్యాలెంటెడ్ బ్యూటీ, టాలీవుడ్, కోలీవుడ్‌లో పలు చిత్రాలు చేసి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అనుపమ తనకు ఎదురైన ఒక చేదు అనుభవాన్ని పంచుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఈ భామ, ఎయిర్‌పోర్ట్‌లో తనకు జరిగిన సంఘటనను గుర్తుచేసుకుంటూ ఎమోషనల్ అయ్యారు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితంలో ఇలాంటి ఘటనలు ఎంత అసౌకర్యాన్ని కలిగిస్తాయో ఆమె వివరించారు. ఎయిర్‌పోర్ట్‌లో లగేజి కోసం వెయిట్ చేస్తున్న సమయంలో కొందరు తన వద్దకు వచ్చి మాట్లాడటానికి ప్రయత్నించారని, అయితే ఎలాంటి అనుమతి తీసుకోకుండానే తన ఫొటోలు తీయడం మొదలుపెట్టారని అనుపమ తెలిపారు. క్షణాల వ్యవధిలోనే జనం తనను చుట్టుముట్టారని, ఫొటోలు తీస్తూ తనను తాకారని, ఆ సమయంలో ఏం చేయాలో తెలియక తీవ్ర భయానికి గురయ్యానని అన్నారు.

అభిమానులతో ఫొటోలు దిగడానికి, ప్రేమను పంచడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ కొందరు ప్రవర్తించే తీరు, హద్దులు మీరడం తనను ఎంతో ఆందోళనకు గురిచేస్తుందని చెప్పారు. అలాంటి జనసమూహంలో ఎవరు ఎలా ప్రవర్తిస్తారో, ఎక్కడ తాకుతారో తెలియక లోలోపల బిక్కుబిక్కుమంటూ భయపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నటీనటుల వృత్తి జీవితంలో అభిమానులతో ఫొటోలు దిగడం, కలుసుకోవడం చాలా సహజమైన విషయమే అయినప్పటికీ, అవతలి వారి వ్యక్తిగత స్థలాన్ని గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ కచ్చితంగా కొన్ని హద్దులు పాటించడం అందరికీ చాలా మంచిదని అనుపమ అన్నారు. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి.



## ఆ సినిమాలు చేయడానికి కారణమిదే

భారతీయ సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లడమే తన లక్ష్యమని కన్నడ స్టార్ యశ్ (Yash) తెలిపారు. భారీ బడ్జెట్ చిత్రాలు తెరకెక్కించేందుకు తనకు అవకాశం ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకుంటూ కన్నడతో పాటు దక్షిణాది, భారతీయ సినిమాను ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేయాలనుకుంటున్నట్లు ఆయన వెల్లడించారు. గతంలో ఎక్కువగా ప్రేమకథల్లో నటించిన యశ్.. ఇప్పుడు కేవలం భారీ బడ్జెట్ సినిమాలపైనే ఎందుకు దృష్టి పెడుతున్నారో నటి సాయిపల్లవికి వివరించారు. ఈ ఆసక్తికరమైన విషయాన్ని ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన 'రామాయణ' మూవీ ప్రమోషనల్ ఈవెంట్‌లో సాయిపల్లవి అభిమానులతో పంచుకున్నారు.

"మీరు మళ్లీ చిన్న, అందమైన ప్రేమకథా చిత్రాలు చేస్తారా?" అని ఓ సందర్భంలో తాను యశ్‌ను అడిగానని సాయిపల్లవి తెలిపారు. దానికి యశ్ బదులిస్తూ.. "నాకు ఇప్పుడు భారీ సినిమాలు చేసే అవకాశం వచ్చింది. అందుకే పెద్ద బడ్జెట్ సినిమాలు చేస్తున్నా. భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి తెలియజేయాలన్నదే నా లక్ష్యం" అని చెప్పినట్లు ఆమె వెల్లడించారు. 'కేజీఎఫ్' (KGF) కంటే ముందు యశ్ కన్నడలో 'గూగ్లీ', 'మిస్టర్ అండ్ మిసెస్ రామాచారి', 'కిరాతక' లాంటి ప్రేమకథలు, కుటుంబ కథా చిత్రాలు చేశారు. ఆ తర్వాత ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన 'కేజీఎఫ్-1', 'కేజీఎఫ్-2' భారీ విజయాలతో ఆయన కెరీర్ పూర్తిగా మారిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఆ సినిమా రూ.1,200 కోట్లకు పైగా వసూళ్లు సాధించడంతో యశ్ పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగారు. ఇటీవల గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో 'టాక్సిక్' (Toxoc) అనే భారీ సినిమాలో ఆయన నటించారు. ప్రస్తుతం రూ.4,000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న 'రామాయణ' (Ramayana)లో నటిస్తూనే, సహ నిర్మాతగానూ వ్యవహరిస్తున్నారు. ఇక, నితేశ్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న 'రామాయణ' నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్నారు. రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు.

## మీ విజయాల కోసం మరో మహిళను తొక్కవద్దు..

ప్రముఖ వ్యాపారవేత్త, రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల సంచలన వ్యాఖ్యలు చేశారు. యాంకర్ సుమ ఏర్పాటు చేసిన ఫెస్టివల్ ఫర్ జాయ్స్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ 5వ వార్షికోత్స కార్యక్రమంలో ఉపాసన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె సునిత అనే ఓ మహిళ జీవితంలో ఎదురైన పరిస్థితుల గురించి మాట్లాడుతూ షాకింగ్ కామెంట్లు చేశారు. ఓ మహిళ తన సంతోషం, సుఖం కోసం చేసిన పనివల్ల సునిత, ఆమె బిడ్డలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. అలా చేయడం సరికాదని అన్నారు. చాలా మంది మహిళలకు మన సహాయం కావాలని అన్నారు. కానీ తన పరిశోధనలో చాలా మంది మహిళలు మరో మహిళ సక్సెస్ అవుతుంటే తొక్కేస్తారని వ్యాఖ్యానించారు.

అలాంటి మహిళలను తాను హెచ్చరిస్తున్నానని, మీ సక్సెస్ కోసం ఇతర మహిళలను తొక్కేయడం, వీక్ గా ఉన్న పురుషులను సంతోషపెట్టడం చేయవద్దన్నారు. ఒక మహిళ బాధ ఎప్పుడూ మరొక మహిళ సంతోషం, విజయం కాలేదని చెప్పారు. మహిళలు అంతా కలిసి ఉండాలని, కలిసి ఎదగాలని అన్నారు. తాను ఎల్లప్పుడూ మంచి మహిళలను తన చుట్టూ ఉండేలా చూసుకుంటానని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఉపాసన మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో చాలామంది ఆమె కామెంట్స్ నిజమే అంటూ సపోర్ట్ చేస్తున్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394